జ్యోతి-భాగ్యలక్ష్మి లాటరీ-కథల పోటీలలో
కన్సొలేషన్ బహుమతి పొందిన కథ



"శారదమ్మకి మతి భ్రమించింది!"

" పిచ్చెక్కిందిట - పిచ్చాసుపత్రిలో చేర్పిస్తున్నారట"

ఎవరినోట విన్నా ఈమాటే!

విన్నవాళ్ళు ఉలిక్కి పడుతున్నారు.

ఆశ్చర్యపోతున్నారు!

"మీకెట్లా తెలుసు?"

"వెళ్ళి చూసివచ్చాంగా? భర్తని అన రాని మాటలంటోంది. ఎన్నడూ నోరు విప్పి ఎరగంది. అయినా ఆపిచ్చి చేష్టలు తెలియడం లేదూ?"

"ఎన్నో కష్టాలు అనుభవించేవాళ్ళకీ-దుఃఖాలున్నవాళ్ళకీ-సమస్యలున్నవాళ్ళకీ-షాక్ తిన్నవాళ్ళకి గానీ ఈవిడికి పిచ్చి ఎక్కడం అంటే ఆశ్చర్యంగానేవుంది! ఎప్పుడూ నవ్వుతూ - సంతోషంగా ఉండేది!"

"అవునూ! నవ్వుతూ సంతోషంగా కనబడే వాళ్ళకి బాధలుండవనా - మీ అర్థం? ఆవిడ కేం సమస్యలున్నాయో మీకేం తెలుసూ?-"

"నిజమే మనకేం తెలుసు?"

o o o

ఓర్పు-అనేది చాలామంచిగుణం.

కానీ ఓర్పుకి గూడా ఒకహద్దు వుంటుంది!

దాన్ని గ్రహించరు చాలామంది!

శారద మధ్యతరగతి కుటుంబీకుల ఆడపిల్ల!

ఓర్పుకి మారు పేరు.

గంగి గోవులాగా సాధువు.

చిన్నప్పటి నించీ ఆమెది నెమ్మది స్వభావం.

ఎవర్ని ఎప్పుడూ నొప్పించదు.

ఎదుటి వాళ్ల సంతోషంకోసం తను ఏమైనా చేస్తుంది

శారద నెమ్మది స్వభావం అందరికీ లోకువే!

అన్నిట్లోనూ చివరే ఆమె!

చిన్నప్పుడొకసారి తండ్రి అందరికీ కొత్త బట్టలు తెచ్చాడు. అందులో బంగారు రంగు చుక్కల పరికిణీ ఎంతో నచ్చింది శారదకి

ఏమైనా సరే తను అది తీసుకోవాలనుకుంది-కానీ- చెల్లెలు నీరద తీసేసుకుందది! నీరద నోరుగల పిల్ల!

అంతకీ శారద-"అదీ నేను తీసుకుంటానే-" అంది

నీరద ఏమీ అనక ముందే-

"శారదా- నువ్వు సర్దుకోమ్మా- అది ఏడిచి గోల పెడుతుంది!" అంది తల్లి.

శారద చిన్న బోయింది. అసంతృప్తిని తనలోనే దాచుకుంది! ఆ అసంతృప్తి ఎన్నాళ్ళో ఆమెని విడిచి పోలేదు. అయినా అంత చిన్న వయసులోనే పైకేమీ కనబరచ లేదు శారద!

"శారద బంగారు తల్లి!

భూదేవి లాగా ఓర్పుగల పిల్ల!" అన్నారంతా. మరోసారి స్కూల్లో-

పరీక్ష పేపర్లు దిద్ది యిచ్చారు.

ఎప్పుడూ ఫస్టువచ్చేశారదకి ఈసారి ఫస్టురాలేదు. తన పేపరు చూసుకుంది, మార్కులొకసారి కూడుకుంది

మాష్టారు కూడిక తప్పువేశారు.

ఫస్టుమార్కు తనదే!

ఒక్క వరుగునో మాష్టారి దగ్గరికి వెళ్ళింది. సంగతి చెప్పింది

"ఒక్క మార్కులో ఏంపోయిం

## "అవునా....?"

లోకం మైదానంలో
ఎడతెగని బ్రతుకు ఆటకు
వినుగెరుగని వ్యాఖ్యాత
-వాడే, కవి .

**వినయ్**

దమ్మా? మార్కులు లిస్ట్‌లో ఎంటర్‌చేసే శాను. అయినా ఎప్పుడూ ఫస్టు నీదేగా? ఈ ఒక్కసారికి ఇంకొకరికి రానీ ఏం....?"

కళ్ళల్లో నీళ్లు తిరిగాయి శారదకి.

మాష్టారు కూడలేదు-ఫస్టు మార్కు ఇయ్యలేదు.

రోషం-కోపం-అసంతృప్తి-!!

అన్నీ మళ్ళీ తనలోనే దాచుకుంది!

"శారద మంచిపిల్ల-"అన్నారంతే.

తన భావాలు ఎన్నాళ్ళో శారదనివట్టి పీడించాయి! చాలా రోజులవరకు చదువు మీద శ్రద్ధకలగలేదు మళ్ళీ!

o o o o

కాలేజీలో-

ఆరోజు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు.

చూసి ఉలిక్కిపడింది శారద!

తన కార్డునిండా ఎర్రనున్నాలే!

తను ఒక సబ్జెక్టులో కూడా తప్పందే ఎర్రనున్నా లెట్లా వచ్చాయి?

ట్యూటరు దగ్గరికి వెళ్ళింది.

"మేడమ్-ఇది అన్యాయం" అంటూ చెప్పింది.

ఆవిడ ఒక్క నవ్వు నవ్వింది.

"నువ్వేమిటి-మరీ అంత సీరియస్‌గా తీసుకుంటావు? మార్కుల లిస్టులో నువ్వన్నిట్లోనూ పాస్ అయినట్లే వుందిలే - ఇదేదో పొరబాటు!"

అంతేగానీ, ఆవిడ ఎఱ్ఱ సున్నాలు తీసెయ్యలేదు. మళ్ళీ శారదకి కోపం-రోషం-అసంతృప్తి-కళ్ళల్లో నీళ్ళు!....

'డోంట్ బాదర్-నువ్వు మంచిస్టూడెంటువి-మాకందరకీ తెలును"

ఓదార్పు!

అది అసలు భరించలేక పోయింది, శారద!

o o o

ఇంక పెళ్ళి

"ఏమ్మా-నీరదకి మంచి సంబంధం వచ్చింది. నిన్నువదలి దానికెట్లా చెయ్యం? అందుకని కిషోర్ నిన్ను చేసుకుంటానంటున్నాడు. నవ్విష్టపడితే"

'ఉలిక్కిపడింది శారద'

కిషోర్! రెండో పెళ్ళివాడు.


మొదట్లో తమింట్లో అద్దెకుండేవాడు. ఏమీ బావుండడు. పెద్ద ఆస్తిపాస్తులూ లేవు మంచి ఉద్యోగమూ కాదు!

అన్నిటికన్నా - అతడికి అనేక వ్యసనాలున్నాయని విన్నది.

భార్యతో కలసి వుండేవాడుకాదు.

ఇప్పుడు-ఈమధ్యనే భార్య పోయిందని తెలిసింది. అతడితో తనకి పెళ్లా? ఇంకెవరూ దొరకలేదూ?

"ఏమ్మా- ఏమంటావ్? నాకూ వయసు ముదురుతోంది. కోరి వచ్చిన దాన్ని వద్దనడం ఎందుకు? పోనీ నీ మనసులో ఇంకెవరన్నా వుంటే చెప్పు తల్లీ ...."




ఏం మాట్లాడలేదు శారద.

తండ్రి తన కోసం సంబంధాలు వెదుకు తున్నాడు- నిజమే- కానీ ఏదీ కుదరడం లేదు.

అందుకని-

తన చెల్లెలి పెళ్ళికోసం తను ఎవర్నో ఒకర్ని చేసుకోవాలి-!

ఇది అన్యాయం! ఆత్మ ఘోషిస్తోంది!

"నాన్నా నాకిప్పుడే పెళ్ళివద్దు సీరదకి చేసెయ్యండి-"

అంది ఎట్లాగో.

ఇది జరిగిన కొన్నాళ్ళకే తండ్రి పోయాడు..

తల్లి, తక్కిన బంధువర్గ మంతా శాపనార్థాలు! చెల్లెలు విషపు చూపులు!

తనేదో ఘోరాపరాధం చేసినట్లు!

"తల్లీ శా ర దా - ఊఁ అనవే. ఇప్పుడైనా! ఇప్పటికైనామించిపోయింది లేదు- చచ్చి స్వర్గాన వున్న మీ నాన్న ఆత్మ శాంతిసుంది. నేను తీరగలేను- చెయ్యలేను- మీ నాన్న కా కన్యాదాన ఫలమన్నా దక్కనీ-ఇంకా మా ఉసురు పోసుకోకు. ..!"

వలవలా ఏడ్చింది తల్లి!

తలవంచక తప్పలేదు శారదకి.

మూడు ముళ్ళూ పడ్డాయి

ఒకవిధమైన నైరాశ్యం - అసంతృప్తి

నిరుత్సాహం-నిస్తేజం !!

అన్నీ లోలోపలే దాగున్నాయి.

కాపురానికి వెళ్ళింది శారద!

o o o o

కిషోర్ స్వార్థపరుడు.

తన సుఖం కోసం ఏమైనాచేస్తాడు.

తల్లి-తనూ కూడా అతడికి పిల్లలు లేరనే అనుకున్నారు.

వెళ్ళాక తెలిసింది-అతడికి యిద్దరు పిల్లలు! అయినా బాధపడలేదు శారద.

వాళ్ళని తన పిల్లలగానే భావించింది.

కాలం గడిచిన కొద్దీ ఇంకా కొన్ని నిజాలు బయటపడ్డాయి.

ఇంక తనకు పిల్లలుకలిగే ఆశలేదని తెలిసి హతాశురాలైంది శారద!

కిషోర్ ఆపరేషన్ చేయించుకున్నాడు!

"ఆ పిల్లలే నీ పిల్లలు - నీ కింక పిల్లలెందుకు?" అంటున్న కిషోర్ ఆమెకు

# వాస్తవం

కలల్ని తవ్వుకోవాలనీ
అందాల్ని, అనుభూతుల్ని
ఏరుకోవాలనీ,
గత స్మృతుల గనుల కౌగిళ్ళలోకి
పోదామనుకుంటుంటే-
నువుకూడా నేను విడిచివెళ్ళడం
అన్యాయం! అన్యాయమంటూ'
ఆక్రోశిస్తూ అడ్డగిస్తోంది ఈమె!

జ్యోత్స్న

మనిషిగా కనిపించలేదు

అసంతృప్తి

ఈఅసంతృప్తి-నిరాశ తను భరించలేననుకుంది శారద

లావాలాగా పొంగిపోయిన దుఃఖాన్ని ఆపుకుంది ప్రపంచం శూన్యమైంది!

అన్నీ గుండెల్లోనే దాచుకుని-

నవ్వడం నేర్చుకుంది!

ఆ తరువాత అనుకుంది ఈ పిల్లల్నా పిల్లలే అని

○ ○ ○

రోజులు త్వరత్వరగా గడుస్తున్నాయి

పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు భర్త ఎన్ని బాధలు పెట్టినా వాళ్ళమీదే ఆశలు పెట్టుకుని బతికింది

కూతురు రాజ్యం హద్దు మీరి తిరుగుతున్నప్పుడు కఠినంగా మందలించింది శారద.

విదిలించి పారేసింది రాజ్యం

'ఛీ నువ్వు తల్లివా? నువ్వు తల్లివెట్లా అవుతావు? మా అమ్మ వుంటే నన్నిట్లా అనుమానించేదా?"

అవి మాటలుకావు-ఈటెలు!

ఈ దెబ్బనించి కోలుకోలేక పోయింది శారద

తను పెంచిందికాని కన్నతల్లికాదు

అవును ఎట్లా అవుతుంది?! కాదు! కాదు!

ఆనాడే శారదకి చైతన్యం నశించింది!

ఆనాడే శారదకి పిచ్చి ఎక్కడం ప్రారంభించింది!!

కొడుకు రాజా తన పెళ్ళి తానే చేసుకున్నాడు

కిషోర్ నానామాటలూ అన్నాడు

అయినా నోరెత్తలేదు

తను ఒకే ఒక మాటంది

'నాతో మాటమాత్రమైనా చెప్పివుంటే పెళ్ళి నేనే చేసేదాన్ని కదా-' అని!

'ఓహో తమరితో చెప్పాల్నా? నవమాసాలూ మోసిన కన్నతల్లి వికదూ? చెప్పాలి మరి! చెప్పకపోవడం తప్పే!'

మళ్ళీ చెళ్ళున కొరడా దెబ్బ!

ఎంత ఎగతాళి ఆ మాటల్లో-!

మతి భ్రమిస్తోంది శారదకి

వీళ్ళని తాను ఎంతగా ప్రేమించింది!

ఎన్ని ఆశల్తో పెంచి పెద్ద జేసింది!

తనకి పిల్లలు లేరు అనే ధ్యాసే లేకుండా- కన్నతల్లి కన్నా ఎక్కువగా రోగాలొచ్చినా- రొప్పులొచ్చినా- ఎట్లా! మానుకుంది?

ఎక్కడుంది లోపం?

తన పెంపకంలోనా? తనలోనా? తన ఓర్పులోనా? తను ఎందుకు ఓర్పు వహించాలి?

తనకి సుఖం యివ్వలేని- ఈ సంసారం- ఈ పిల్లలూ ఇవన్నీ ఎందుకు?

ఎప్పటికి ఓర్పుకి అంతం? ఏమో!

o o o

"మీ నాన్నగారు ఎటూ వుండాలి తప్పదు."

"ఆఁదేమిటండీ పీడాకారం? వంట యింట్లో అన్నీ తన పద్ధతులుండాలంటుంది. కడిగిందేకడిగీ-తుడిచిందేతుడిచీ- అయినా మనకీ బోలెడు ఖర్చులు- ఇద్దర్నీ మనం భరించలేం... ఆవిడ వలన మీరు ఆయన్నీ దూరం చేసుకోవాలి తప్పదు. ఆవిడిక్కడుండడాన్ని నేను సహించేది లేదు, ఆ తరువాత మీ యిష్టం."కోడలి మాటలు వింటూనే వుంది శారద.

కొడుకేమంటాడో....?

"నిజమే.... ఆవిడో న్యూసెన్స్.... ఆయనైతే తప్పదు. పోన్లే. వేరే యిల్లు తీసుకుంటాను-వాళ్ళ కోసం-"

"వేరే యిల్లా?.... అదో దండగ-మళ్ళీ! ఏం చేస్తాం. కానీండి-"

బుఱ్ఱ తిరిగి పోతోంది.

ఆతరువాత కొన్నాళ్ళకి తండ్రితో అంటున్నాడు-కొడుకు.

"నాన్నా వెనక వీధిలో యిల్లు తీసుకున్నాను నువ్వు-ఆవిడా వుండండి. ఈ యిల్లు మరీ యిరుగ్గా వుంటోంది- ఎవరైనా వచ్చినా—"

"అద్రేమిటా- కన్న తల్లిదండ్రులకి నాలుగు మెతుకులు పడేసి వుంచకోవడం కష్టమా- నీకు?-"

ఛర్రున కోపం వచ్చిందాయనకి.

"ఎవరు నాకు కన్న తల్లి? ఆవిడ నన్ను కన్నదా? ఆవిడ నెక్కడికన్నా పంపేసి నువ్వుంటానంటే నిన్ను వుంచుకుంటాను-"

గిరుక్కున లోపలికెళ్ళి పోయాడు కొడుకు!

ఆయనకి చాలా కోపంగా వుంది!

ఆ అక్కసు ఆపుకోలేక - శారద వైపు తిరిగాడు- ధథా మధా తిట్టడం ప్రారంభించాడు.

"దరిద్రపు గొట్టు మొహమా! గొడ్డు మోతు మొహమా....నాకూ నా పిల్లలకీ కాకుండా చెయ్యాలని కాకపోతే ...నోరు మూసుకుని పడుండరాదూ ?— ప్రతి దానికీ తగుదునమ్మా అంటూ తయారవుతావు. నేను రాను నా కొడుకుని వదిలి ! ఒక్కదానివే చావు - ఏ నుయ్యో - గొయ్యో - చూసుకొని దూకు - పీడా వదులుతుంది!-"

"ఏమన్నావ్-?"

ఉరుము ఉరిమింది!

పిడుగు పడింది!

శారద ఒక్కసారిగా విరుచుకు పడింది! నోటికి అడ్డులేదు - ఆవేశంతో ఊగిపోతోంది!

భర్తనీ, కొడుకునీ, కోడల్నీ, కూతుర్నీ తన తల్లినీ, తండ్రినీ అందర్నీ దుమ్మెత్తిపోయసాగింది!

బడబానలం బద్దలయింది!

ఓర్పుకి అంతం వచ్చేంది!!

అగ్ని పర్వతం రగుల్కొని రగుల్కొని భగ్గుమని ఇన్నేళ్ళకి మంటల్ని చిమ్మింది!

శారదమ్మకి పిచ్చి ఎక్కింది!!! ★